వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 10 జూలై 2023

## మండలానికి
# రూ.2.98కోట్లు పంటల బీమా విడుదల

**దువ్వూరు, జులై 9, ప్రభాతవార్త:**

గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పత్తి, ఉల్లి, బత్తాయి, వేరుశనగ పంటలకు మండలంలోని 1903 మంది రైతులకు రూ.2.98కోట్లు పంటల బీమా విడుదల అయినట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈనెల 8వ తేదీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంటల బీమా విడుదల చేశారని 2, 3 రోజుల్లో రైతుల ఖాతాలో జమ అవుతుందన్నారు. మండలంలో కేపీ ఉల్లికి ఎక్కువగా పంటల బీమా మంజూరైందని 2129 ఎకరాలకు రూ.2.66కోట్లు 1525 మంది రైతులకు మంజూరైనట్లు తెలిపారు. అలాగే 423 ఎకరాల పత్తి పంటకు రూ.53లక్షలు, 105 ఎకరాల బత్తాయి పంటకు రూ.15లక్షలు, వేరుశనగకు 267 ఎకరాలకు రూ.13లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో కేపీ ఉల్లికి ఎకరాకు రూ.10180, వేరుశనగకు రూ.4957, పత్తి పంట ఎకరాకు రూ.12500, బత్తాయికి రూ.14698 వంతున మంజూరు చేశారన్నారు. సంబంధిత రైతులకు జమ అవుతుందని తెలిపారు.

# నిలకడగా టమోటా ధరలు : ఆనందోత్సవాల్లో రైతులు

**మదనపల్లె, జులై 9 ప్రభాతవార్త :**



టమెటా ధరలు గత పదిరోజులుగా గరిష్టంగా పలుకుతున్న విషయం తెలిసిందే. ఇవే ధరలు నిలకడగా కొనసాగుతుండడంతో రైతుల్లో ఆనందోత్సవాలు వెల్లువెరుస్తున్నాయి. ఆదివారం మార్కెట్‌యార్డులో కేజి టమోటా రూ.108లు ధర పలికింది. పదికేజిల టమోటాబాక్స్ మొదటి రకం రూ.940నుంచి 1080ల వరకు ధర పలికింది. రెండవ రకం రూ.900నుంచి 930ల వరకు ధరలు పలికాయి. 713మెట్రిక్ టన్నులు టమోటాలు మార్కెట్‌కు వచ్చాయి. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్ల ధరలు నిలకబడగా ఉన్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇంకా కొన్నాళ్ళు ఇవే ధరలు కొనసాగుతాయని చెబుతున్నారు. అయితే మార్కెటింగ్ శాఖ అధికారులు మాత్రం సబ్సిడీ ధరతో టమోటాలు కొనుగోలు చేసి రైతుబజార్లకు తరలిస్తున్నారు. కిలో రూ.50ల చొప్పున వ్యాపారుల నుంచి టమోటాలు కొనుగోలు చేసి గుంటూరు, విశాఖపట్టణం, విజయవాడ, రాజమండ్రి రైతుబజార్లకు తరలిస్తున్నట్లు సెక్రటరీ అభిలాష్ తెలిపారు. రైతులకు మార్కెట్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేశామన్నారు.

# దేశానికే ఆదర్శనీయంగా పులివెందుల

## - ఆహ్లాదకరంగా పులివెందుల పరిసరాలు
## - రూ.147కోట్ల అభివృద్ధి నిర్మాణాలను ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్




పురపాలిక కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం వైఎస్ జగన్

**పులివెందుల, జూలై 9, ప్రభాతవార్త ః**

దేశానికే ఆదర్శనీయంగా పులివెందుల పట్టణాన్ని తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం పులివెందులకు వచ్చిన ఆయన మున్సిపాలిటీ పరిధిలో రూ.147కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన పలు నిర్మాణాలను ప్రారంభించారు. బాకరాపురంలోని హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన ఆయన మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ రూ.3.25కోట్ల పాడా నిధులతో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మోడల్‌టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.16.18కోట్ల వ్యయంతో అత్యంత ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ 30ఎకరాల్లో నూతనంగా అభివృద్ధి చేసిన పులివెందుల ఫారెస్టు (రాణితోపు)ను, పులివెందుల మోడల్‌టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.39కోట్లతో అభివృద్ధి చేసిన గరండాల్ రివర్ ఫ్రంట్ (ఫేస్1) గార్డెన్‌ను, 3 ఎకరాల విస్తీర్ణంలో 1.25కి.మీ.ల పొడవునా రెండు చెక్‌డ్యామ్‌లు, బోటింగ్, ఫ్లోటింగ్ జెట్టి, వ్యూ పాయింట్, సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, పార్కులో ఎంట్రీ ప్లాజా, యోగా, వాటర్‌ఫౌంటెన్, బీచ్, వాలీబాల్, మియానకీ ఫారెస్టు, హార్ట్ అండ్ సాఫ్ట్ స్కిల్స్, ఓపన్‌జిమ్, తదితర సదుపాయాలతో నిర్మించిన సిటీ ఫారెస్టును ప్రారంభించారు. సుమారు 8 ఎకరాల్లో రూ.32.82కోట్లతో అధునాతన వసతులతో నిర్మించిన వైఎస్‌ఆర్ ఇంటిగ్రేటెడ్ స్కిల్ ట్రైనింగ్ అకాడమీకి సంబంధింఇ 240మంది కెపాలిటీతో అకాడమిక్ బ్లాక్, 100మంది కెపాసిటీతో హాస్టల్ బ్లాక్, 200మంది కెపాసిటీతో మల్టీపర్పస్ హాల్ భవనాలకు, పబ్లిక్, ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ ఆధ్వర్యంలో ఏపీకార్ల్‌లో రూ.25కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రపంచ ప్రసిద్దిగాంచిన లైవ్‌స్టాక్ ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందించే సప్లిమెంట్స్ తయారీకి సంబంధించి న్యూటెక్ బయో సైన్సెస్‌ను సీఎం ప్రారంభించారు. రూ.26.12కోట్లతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(శాప్) నిధులతో 12.86ఎకరాల్లో 12రకాల క్రీడాంశాలకు సంబంధించిన వైఎస్‌ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో వైకాపా నాయకులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామరాజు, ఎస్పీ కెకెఎన్ అన్బురాన్, జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, కడప నగర కమీషనరు ప్రవీణ్‌చంద్, అసిస్టెంట్ కలెక్టరు రాహుల్‌మీనా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్డీ క్రిష్ణమోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్, న్యూటెక్ బయో సైన్సెస్ ఎండీ ప్రతాప్‌రెడ్డి, ఏపీకార్ల్ సీఈవో రమణారెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి పరుగులు పెడుతోంది
## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి : ఆర్.కె. రోజా

**జమ్మలమడుగు, జూలై 9 ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రణాళిక బద్దమైన విజినరితో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా పేర్కొన్నారు. ఆదివారం వైఎస్ఆర్ జిల్లా గండికోటలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి నిర్మాణం కోసం వర్చువల్‌గా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రాచీన సాంస్కృతిక వైభవం కలిగిన గండికోటలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణం చేపట్టాలనే సంకల్పించడం ముఖ్యమంత్రికే సాధ్యమైందన్నారు. కోవిడ్ దెబ్బతో కుదేలైన పర్యాటక రంగాన్ని తన విజనరీతో ప్రణాళిక బద్ధంగా పర్యాటక రంగాన్ని రాష్ట్రంలో ముఖ్యమంత్రి ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఒక వైపు కేంద్రం నుంచి నిధులు తెస్తూ.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్రానికి సంబంధించి రూ.22 వేల కోట్లకు 40 వేలకు పైగా ఉదో ్యగాలు కల్పనకు ఎంఒయులు చేసుకోవడం జరిగిం దన్నారు. ఇందులో భాగంగానే వేగవంతమైన చర్యలు చేప ట్టి ప్రపంచస్థాయి హోటల్ నిర్మాణం చేయడానికి నేడు భూ మి పూజ చేసుకోవడం ఆనందకరమైన విషయమన్నారు. దేశంలోని పెద్ద కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయ న్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి చూసి మరింతమంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించడానికి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కె.ఎస్. జవహర్ రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ, ఏపీటిడిసి ఛైర్మన్ వరప్రసాద్, ఎం.పి. అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర రెడ్డి, కలెక్టర్ విజయ్ రామరాజు, ఒబెరాయ్ గ్రూప్ సీపిఓ ప్రెసిడెంట్ శంకర్, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సుయాత్రకు సర్వం సిద్ధం
## - మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి

**రాయచోటి, జులై 09ప్రభాతవార్త:**



భవిష్యత్‌కు గ్యారెంటి పేరుతో టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టి బస్సుయాత్ర అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో మంగళవారం ప్రారంభం కానుంది. ఇందు కోసం నాయకులంతా సిద్ధం కావాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళ వారం బస్సుయాత్ర గుట్టపల్లి నుంచి దేవపట్ల సంబేపల్లి రాయచోటి చెన్నముక్కపల్లె మీదుగా సాగుతుందన్నారు. నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర 2000 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాదయాత్రకు సంఘీ భావంగా మూడు కిలో మీటర్ల పాదయాత్ర గుట్టపల్లి వద్ద నుండి బయల్దేరును. మార్గమధ్యంలో జగనన్న ఇళ్ల సంద ర్శన మధ్యాహ్నం మూడు గంటలకు శిబ్యాల వద్ద ఉన్న టిడ్కో గృహాల సందర్శన అనంతరం చెన్నముక్కపెల్లి రింగ్ రోడ్డు వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రమేష్‌కుమార్ రెడ్డి తెలిపారు. మహానాడు వేదికగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫేస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఈ నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గాల్లో పేరుకుపోయిన సమస్యలను తెలుగుదేశం బృందం పరిశీలించనుంది. సమస్యలపై ప్రజల నుంచి వినతులు కూడా స్వీకరించనున్నారు. ఈ మేరకు రూట్ మ్యాప్ నేతలు సిద్ధం చేశారు.

**బస్సుయాత్ర విజయవంతం చేయండి :**

రాయచోటి నియోజకవర్గంలో జరిగే బస్సు యాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య రథయాత్రను విజయవంతం చేయండి

**పీలేరు, జూలై 09 ప్రభాతవార్తః**



పీలేరు నియోజకవర్గ తెదేపా కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు, బూతు కమిటీ సభ్యులకు తెలపడం ఏమనగా మనప్రియతమ నాయ కులు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ప్రతిష్టాత్మ కంగా తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్ర నియోజకవర్గంలో 10వ తేదీ సోమవారం 9.30 గంటలకు వాల్మీకిపురం వద్ద మదనపల్లె రోడ్డులో ఉన్న సబ్‌జైలు దగ్గర నుంచి ప్రారంభమై వాల్మీకిపురం బస్టాండు మీదుగా తరిగొండ మీదుగా గుర్రంకొండ చేరుకుని మధు ఫంక్షన్‌హాలు నందు భోజనం అనంతరం విడిది కేంద్రం దగ్గర రచ్చబండ నందు భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర జరుగును కావున రాష్ట్ర కమిటీ అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు, తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొని విజయ వంతం చేయాలని నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కోరారు.

# వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
## మూడు ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డ దొంగలు - బంగారు, నగదు చోరీ



చోరీకి పాల్పడ్డ ఇంటిలో చెల్లాచెదురుగా పడిన వస్తువులు.



రోదిస్తున్న బాధితురాలు.

**బద్వేలు, జూలై 09 ప్రభాతవార్త :**

పట్టణంలో వరుస చోరీలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత రెండు రోజులుగా పట్టణంలోని శివరామకృష్ణ నగర్ పరిసర ప్రాంతాల్లో దొంగలు చోరీలకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వరుసగా మూడు ఇళ్లల్లో చోరీలకు పాల్పడినట్లు సమాచారం. లక్షా 50 వేల రూపాయలు నగదు, 30 తులాలు బంగారు నగలు దుండగులు అపహరించినట్లు సమాచారం. పోలీసులు లేని సమయాన్ని చూసి చోరీలకు పాల్పడ్డారా? లేక పథకం ప్రకారమే చోరీలకు పాల్పడుతున్నారా? అనే దానిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇటీవల మార్కెట్ యార్డు ప్రక్కన కూల్ డ్రింక్స్ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తరువాత మళ్ళీ వరుస చోరీలు జరగడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇంటికి తాళాలు వేసి ఉండటాన్ని గమనించి చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అంటే చోరీలకు కొత్త వ్యక్తులు ముందుగానే రెక్కీ నిర్వహిస్తున్నట్లు దీనిని బట్టి అర్థమవుతుంది. నిత్యం పోలీసులు అన్ని ప్రాంతాలలో తిరుగుతున్నామని చెబుతున్నారే తప్ప ఇలా వరుస దొంగతనాలు జరుగుతున్న తీరును చూస్తుంటే పోలీసుల అలసత్వం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే చోరీలు జరుగుతున్నట్లు సమాచారం. గతంలో ఎన్నో ఏండ్ల కిందట వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురైనా నేడు మరళా జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బయటికి వెళ్ళాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఏదైనా పని మీద ఇంటికి తాళం వేసి వెళితే మాత్రం ఆ ఇంటికి కన్నం పడినట్లే అన్నట్లుగా భయపడుతున్నారు. జరిగిన చోరీల సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# పట్టణంను హరితవనంలా తీర్చిదిద్దుతాం
## ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**పీలేరు, జూలై 09 ప్రభాతవార్తః**



కాంక్రీట్ అరణ్యంలా మారుతున్న పట్టణాన్ని హరితవనంలా తీర్చిదిద్దడానికి ప్రజలందరి సహకారం కావాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా ఆధ్వర్యంలో జరిగిన మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై ఈసందర్భంగా మాట్లాడుతూ 20 ఏళ్ల ముందున్న పీలేరు పరిస్థితి ప్రస్తుతమున్న పరిస్థితికి ఎంతో వ్యత్యాసం ఉందని అభిప్రాయపడ్డారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని అధికంగా మొక్కలు నాటి నివారణ చర్యలు పాటిద్దామన్నారు. వాతావరణ సమతుల్యాన్ని కాపాడటానికి చెట్లు ఎంతో ఉపకరిస్తాయని గుర్తించిన సర్పంచి హబీబ్ బాషా ప్రతి ఇంటికి ఓ చెట్టు ఉండాలన్న లక్ష్యంతో 15009 మొక్కలు అందిస్తున్నారని చెప్పారు. పీలేరు ఓ హరితవనంలో భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కాలుష్య రహితంగా అభివద్ధి చేస్తూ ఇతరులకు ఆదర్శవంతులుగా ప్రజలు ఉండాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మన భవిత రాల్లో జన, జీవరాసులు జీవం కోసం తగినంత ఆక్సిజన్ అందాలంటే ఇప్పుడు మనం మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యతను తీసుకోవాలని కోరారు. పట్టణంలోని 5 సచివాలయాల పరిధిలోని సిబ్బందికి మొక్కలు పంచి పెడుతూ వాటిని పెంచే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా దానిమ్మ, జామ, అల్లనేరేడు బాదం, తదితర మొక్కలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచి హబీబ్‌బాషా, జడ్పీటీసీ ఏటి. రత్నశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు వెంకటాచలపతి, హరిత, వెంకటరమణ, డైరెక్టర్ నాగరాజు అమ్మ, డీసీసీబీ డైరెక్టర్ స్టాంపుల మస్తాన్. కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, మహిళా ప్రధాన కార్యదర్శి మహితానంద్, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, కోఆప్షన్‌సభ్యులు రెడ్డిబాషా, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, పంచాయతీ ఈఓ రెడ్డి ప్రసాద్‌రెడ్డి, రవికుమార్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విధులేమో భారం.. ఖర్చులేమో కష్టం
IVలో




# వేగవంతంగా శివాలయం రహదారి పనులు

**బద్వేలు అర్బన్, జూలై 09 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు రోడ్ నుండి శివాలయానికి వెళ్ళే రహదారి సీసీ రోడ్డు పనులు కాంట్రాక్టర్ సింగసాని శివయ్య ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో ముమ్మరంగా చేపడుతున్నారు. ముఖ్యంగా గత 10 సంవత్సరాల నుండి శివాలయానికి వెళ్ళే రహదారి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ ఇప్పటికి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆ ప్రాంతవాసులు, శివ భక్తులు అనేక దఫాలుగా విన్నవించుకోగా స్పందించిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి వెంటనే శివాలయం రహదారిని కాంట్రాక్టర్ శివయ్య ద్వారా పనులను ప్రారంభించడం వలన ఆ వార్డులో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న శివాలయం రహదారి పనులు వేగవంతంగా జరుగుతుండడం వలన పలువురు ప్రజలు నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలుపుతున్నారు.

**సీసీ రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేస్తాం:**



శివాలయం సీసీ రోడ్డు పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తాం. నెల్లూరు ప్రధాన రహదారి నుండి రూపరాంపేట శివాలయం అవతల మున్సిపాలిటీ దంపింగ్ యార్డు వరకు సుమారు రెండుంకాల్ కిలోమీటర్లు 3 కోట్ల రూపాయలు నిధులతో సీసీ రోడ్డు, బిటి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. 3 నుండి 4 నెలల లోపు సీసీ రోడ్డు, బిటి రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేస్తాం. ఇందుకు పలువురు ప్రజలు, నాయకులు సహకారం తప్పనిసరిగా ఉండాలి.

- సింగసాని శివయ్య, కాంట్రాక్టర్, బద్వేలు.

# వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రవాడం ఖాయం
## జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

**మదనపల్లె, జులై 9 ప్రభాతవార్త :**



2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి జోష్యం చెప్పారు. ఆదివారం రాజంపేట పార్లమెంటరీ జోన్-4 పరిధిలోని మదనపల్లె నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారింటి, చైతన్య రథయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వైసిపి నేతల దాడులను ఎదుర్కోవాలన్నారు. అనంతరం రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఎంపి అభ్యర్థి గంటా నరహరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. భవిష్యత్తుకు గ్యారింటి చైతన్య రథయాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషాలు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతున్నా అభివృద్ధి ఎక్కడవేసిన గొంగలి అక్కడే ఉందన్నారు. నియోజకవర్గంలో నీటి ప్రాజెక్టులతో పాటు అభివృద్ధి పనులు కూడా అర్థాంతరంగా ఆగిపోయాయన్నారు. సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులు పూర్తి కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో యువ నాయకులు నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు కూడా విశేష స్పందన లభిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో రథయాత్రకు విశేష స్పందన లభిస్తుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, ఎస్‌సిసెల్ శివ, పార్లమెంటరీ అధికార ప్రతినిది ఆర్‌జె.వెంకటేష్, పట్టణ అధ్యక్షులు భవాని ప్రసాద్, టిడిపి యువనాయకులు యశ్విరాజ్, దొరస్వామినాయుడు, రాటకొండ మధుబాబు తదితర నాయకులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసర్ల గంగమ్మకు ఆషాడం మాసం బోనాలు

**గాలివీడు, జులై 09ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పవిత్ర కుషా వతి నదీ తీరాన వెలసిన ఏటిగడ్డ ఆసర్ల గంగమ్మకు భక్తులు పెద్దఎత్తున బోనాల ను, వైవేద్యంగా సమర్పించారు. ఆది వారం ఉదయం సర్వాంగ సుందరంగా అలంకరించిన అమ్మవారికి శాస్త్రోక్తం గా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆషాఢమాసంలో మెళతాళాలతో, డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారికి ఇచ్చే బోనం ఎంతో పవిత్రమైందన్నారు. తద్వారా సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉంటారన్నారు. ఇక్కడికి విచ్చేసిన 3 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**పీలేరు, జూలై 09 ప్రభాతవార్తః**



స్తానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆదివారం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు సహదేవ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. క్లబ్ ప్రెసిడెంటుగా సురేంద్ర నాధరెడ్డి, కార్యదర్శిగా సుబ్రమణ్యం, కోశాధికారిగా జయచంద్రనాయుడులను ఎన్నుకోవడం జరిగింది. నియామక అధికారిగా రంగా రెడ్డి నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్య క్రమంలో మహేష్ గుప్తా, డాక్టర్ ప్రసాద్, శశిధర్‌రెడ్డి, బాలాజీ, మోహన్‌రెడ్డి, కిశోర్, లీలా వతి, నరసింహులుశెట్టి, సుధా కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మండలానికి రూ.2.98కోట్లు పంటల బీమా విడుదల

**దువ్వూరు, జులై 9, ప్రభాతవార్త:**

గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పత్తి, ఉల్లి, బత్తాయి, వేరుశనగ పంటలకు మండలంలోని 1903 మంది రైతులకు రూ.2.98కోట్లు పంటల బీమా విడుదల అయినట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈనెల 8వ తేదీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంటల బీమా విడుదల చేశారని 2, 3 రోజుల్లో రైతుల ఖాతాలో జమ అవుతుందన్నారు. మండలంలో కేపీ ఉల్లికి ఎక్కువగా పంటల బీమా మంజూరైందని 2129 ఎకరాలకు రూ.2.66కోట్లు 1525 మంది రైతులకు మంజూరైనట్లు తెలిపారు. అలాగే 423 ఎకరాల పత్తి పంటకు రూ.53లక్షలు, 105 ఎకరాల బత్తాయి పంటకు రూ.15లక్షలు, వేరుశనగకు 267 ఎకరాలకు రూ.13లక్షలు మంజూరై నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో కేపీ ఉల్లికి ఎకరాకు రూ.10180, వేరుశనగకు రూ.4957, పత్తి పంట ఎకరాకు రూ.12500, బత్తాయికి రూ.14698 వంతు న మంజూరు చేశారన్నారు. సంబంధిత రైతులకు జమ అవుతుందని తెలిపారు.

## మోడల్ స్కూలు గెస్ట్ లెక్చరర్ పవన్‌కుమార్‌రెడ్డి మృతి

**తంబళ్లపల్లె, జులై 9, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం మోడల్ స్కూల్‌లో గెస్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్న టి.పవన్‌కుమార్‌రెడ్డి(26) అనారోగ్యంతో మృతి చెందాడు. తంబళ్లపల్లెకు సమీపంలోని చింపిరివాండ్లపల్లెకు చెందిన తెట్టు శేఖర్‌రెడ్డి, వనజమ్మల కుమారుడు తెట్టు పవన్‌కుమార్‌రెడ్డి ఉన్నత విద్యాభ్యాసం చేసి స్థానిక మోడల్ స్కూల్లో గెస్ట్ లెక్చరర్‌గా పని చేసేవాడు. రెండేళ్ల క్రితం పవన్‌కుమార్‌రెడ్డి పాలిట బోన్ మ్యారో వ్యాధి శాపంగా మారింది. ప్రారంభ దశలో స్థానికంగా చికిత్సలు చేయించినా తల్లిదండ్రులు అనంతరం మదనపల్లిలో మెరుగైన చికిత్సలు చేయించినా ఫలితం లేక బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఈ ప్రాణాంతక వ్యాధి వైద్యం కోసం తల్లిదండ్రులు సుమారు పాతిక లక్షలకు ఎపైగా వైద్యానికి ఖర్చు చేయగా కొంత ఉపశమనం పొందాడు. అనంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి చేరాడు. 4 నెలల క్రితం మరో మారు వ్యాది తిరగబెట్టడంతో తిరిగి అదే ఆసుపత్రిలో చికిత్సకు చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున పవన్‌కుమార్‌రెడ్డి మృతి చెందాడు. కష్టపడి తన బిడ్డ ఉన్నత స్థాయికి చేరాలని చదివించారు. తమను ఆదుకుంటాడనుకున్న కుమారుడు కళ్లెదు టే మృత్యువాత పడడం ఆ కన్న తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చింది. పవన్ కుమార్‌రెడ్డి మృతి జీర్ణించుకోలేని ఆ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించడం ప్రతి ఒక్కరి మనసు కలచివేసింది. పవన్‌కుమార్‌రెడ్డి మృతిపై మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, అధ్యాపక బృందం, స్నేహితులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.

## ది రైస్ ఆఫ్ ఫిజియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రముఖులు




**కమలాపురం, జులై 9, ప్రభాతవార్త:**

హైదరాబాదు ఎంఎన్ఆర్ ఆడిటోరి యంలో ఎంఎన్ఆర్ సంజీవిని ఫిజియో థెరపీ కాలేజీ, ఫిజియో ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ది రైస్ ఆఫ్ ఫిజియో ఇంటర్నేషనల్ ఫిజియో కాన్ఫరెన్స్‌లో కడప జిల్లా ప్రముఖ ఫిజియోథెరపీ డా.పుత్తా సతీష్‌రెడ్డికి, వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలను ఫిజియో థెరపీ సేవలను గుర్తించిన నిర్వాహకులు సతీష్‌కు జాతీయ ఉత్తమ ఫిజియో థెరపీ ఎక్సలెన్స్‌అవార్డును అందించారు. అందుకు ఏపీ ఫిజియోథెరపీ అసోసియేషన్ వారు మరియు వైద్య మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



**కడప కార్పొరేషన్, జులై 9, ప్రభాతవార్త:**

దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు యూఏఈ దేశంలోని దుబాయ్ నగరంలోని అల్ కరమా జబీల్ పార్కులో నిర్వహించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైకాపా యూఏఈ (దుబాయి) కన్వీనర్ సయ్యద్ అక్రం బాషా, జీసీసీ యూఏఈ అడ్వైజర్ ప్రసన్న సోమిరెడ్డి మాట్లాడుతూ అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత వైఎస్ఆర్ పరిపాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల, ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేవారన్నారు. పేద రైతులకు రుణ మాఫీ పథకం, పేద విద్యార్థుల చదువు కోసం ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకం, ముస్లిం మైనార్టీలకు విద్య, ఉద్యోగాలలో 4% రిజర్వేషన్లు కల్పించి ముస్లిం మైనార్టీల జీవితాలలో వెలుగును నింపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ఏపీఎన్ఆర్టీఎస్ సభ్యులు,మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నామకరణం కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా జాతీయ నేత

**పీలేరు, జూలై 09 ప్రభాతవార్తః**



నియోజకవర్గంలోని కలికిరి బీడీ కాలనీకి చెందిన మురళీ మనవుడి నామకర ణం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదివారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు, అనంతరం కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా పలకరించారు.

## సాహితీవేత్త హనుమంతరావుకు ఆత్మీయ సత్కారం



**బద్వేలు, జూలై 09 ప్రభాతవార్త :**

బద్వేలుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంత రావును కడప సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. లలిత కళానికేతన్ సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసిన "మల్లిఖార్జునీయం" పుస్తకావిష్కరణ సభలో హనుమంతరావును మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, అనంతపురం శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రామకృష్ణారెడ్డి, యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, సాహితీవేత్తలు ఆచార్య మూల మల్లిఖార్జున రెడ్డి, జింకా సుబ్రహ్మణ్యం, అనపర్తి పిచ్చయ్య చౌదరి, డా॥ తవ్వా వెంకటయ్య, కవయిత్రి మొల్ల సాహితీపీఠం కార్యదర్శి కె.గణేష్ పాల్గొని విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంత రావు ఐదున్నర దశాబ్దాలుగా చేస్తున్న భాషా సేవను, సాహితీ కృషిని ప్రశంసిస్తూ ఘనంగా సత్కరించారు.

## శ్రీకోదండ రాములస్వామి ప్రతిష్ట విందులో పాల్గొన్న వైసిపి నాయకులు



**పోరుమామిళ్ళ రూరల్, జులై 09ప్రభాతవార్త:**

బి.కోడూరు మండలం ఆనం వారిపల్లి గ్రామంలో శ్రీకోదండ రాముల స్వామి వారి నూతన విగ్ర హ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం 41వ రోజున ఆదివారం జరుగు విందు కార్యక్రమంలో కాని నాయన మండల వైసిపి మండలాధ్యక్షుడు నల్లేరు విశ వ్వనాథరెడ్డి, మండల జడ్పీటిసి దేవ సాని సత్యనారాయణరెడ్డి, బి.కోడూరు మండల జడ్పీటిసి ఎస్. దావీదు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎంపిపి అజంతమ్మ



**సుండుపల్లి, జులై 09ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని రాష్ట్ర టూరిజం డైరెక్టర్ అజంతమ్మ ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజక వర్గం లోని పలు సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా వరదల కారణంగా పింఛా, అన్నమయ్య ప్రాజెక్టులు తెగిపోయాయని త్వరితగతిన మరమ్మతులు చేయాలని కోరినట్లు తెలిపారు. పింఛా ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరినట్లు పేర్కొన్నారు.

## మండల స్థాయి సమావేశం



**కమలాపురం, జులై 9, ప్రభాతవార్త:**

కమలాపురం తెదేపా కార్యాలయంలో ఆదివారం మండల స్థాయి నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కమలాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి వారితో మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంపై ప్రణాళికను వివరిం చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్యాలు




**కడప కార్పొరేషన్, జులై 9, ప్రభాతవార్త:**

శిల్పారామంలో పాఠశాల విద్యార్థులు నీత్యాలు వీక్షకులను కనువిందు చేశాయి. విస్పా మూవీ పద్మాకర్ సహకారంతో కడప శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక కళా వేదికపై కడప గాంధీనగర్ స్కూలు విద్యార్తులు బృందావనం, పల్సర్ బైక్, బుట్ట బొమ్మా వంటి సినీ నృత్యాలు వీక్షకులను అలరించాయి. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## బంగారు పతకాలు సాధించిన చిత్తాశౌరిరెడ్డి మెమోరియల్ పాఠశాల విద్యార్థులు

**పోరుమామిళ్ళ రూరల్, జులై 09ప్రభాతవార్త:**



కలసపాడు మండలంలో ఎస్.కె. విద్యాసంస్థల 5వ వార్షికోత్సవం సందర్భంగా జులై 4వ తేదీన జరిపిన ఆటల పోటీలకు చుట్టు పక్కల మూడు మండలాల నుండి 6 ఉన్నత పాఠశాలల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్ పోటీలలో పాల్గొనడం జరిగింది. వీటిలో పోరుమామిళ్ళ మండలం అక్కల్‌రెడ్డి పల్లె సమీపంలో జెవియర్ నగర్‌లో గల చిత్తాశౌరిరెడ్డి మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అల్ గ్రౌండ్ ప్రతిభ కనపరచి కబడ్డీ, వాలీబాల్ రెండు పోటీలలో మొదటగా నిలిచి బంగారు పతకాలు సాధించారు.ఈ విధంగా మా విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో రాణించడం గర్వంగా ఉందని పాఠశాల అడ్మి నిస్ట్రేటర్ సుధారాణి సందర్భంగా పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లందరికి అభినందనలు తెలియజేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నూతన ఆటో యూనియన్ ఏర్పాటు

**పోరుమామిళ్ళ రూరల్, జులై 09ప్రభాతవార్త:**




స్థానిక పోరుమామిళ్ళ జూనియర్ కాలేజి ఆవరణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం నూతన ఆటో యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. భైరవ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పోరుమామిళ్ళ టౌన్ పరిధిలో, మండల పరిధిలోని ఆటోలు దాదాపు 500 ఉన్నాయని, ఈ ఆటో కార్మికులు ప్రజలకు వారధిగా, అనుసంధానంగా ఉన్నారన్నారు. చిన్న పనికి, పెద్ద పనికి ఆటో కార్మికులునే ఆదర్శంగా ప్రజలకు దగ్గరగా ఉంటారని, ఈ ఆటో కార్మిక వర్గానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఆటో కార్మిక వర్గానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి తెలియజేశారు. పోరుమామిళ్ళతో గాంధీ దగ్గర, ఆర్టీసి బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్‌లో ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## చిరస్మరణీయులు వైఎస్ఆర్



**కడప కార్పొరేషన్, జులై 9, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు కువైట్ మాలియా ప్రాంతంలో గల పవన్ ఆంధ్ర రెస్టారెంట్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి, గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజులు మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ, ఉచిత విద్యుత్తు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను వైఎస్ఆర్ ప్రవేశపెట్టి అమలు పరిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా కువైట్ కోకన్వీనర్ ఎంవీ నరసారెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు మన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ విభాగం ఇన్‌ఛార్జి మర్రి కల్యాణ్, సలహాదారులు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అబ్‌తురబ్, అన్నాజీ శేఖర్, ఎస్సీ, ఎస్టీ విభాగం ఇన్‌ఛార్జి బి.ఎన్.సింహ, మైనార్టీ నాయకులు షేక్ రహంతుల్లా, షా హుసేన్, మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు వైఎస్.లాజరస్, ఏవీ సుబ్బారెడ్డి, యువజన విభాగం సభ్యులు సయ్యద్ సజ్జాద్, షేక్ సబ్దర్, జగనన్న యూత్ ఫోర్స్ అధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్, ఎన్వీ సుబ్బారెడ్డి, జగనన్న సైన్యం అధ్యక్షులు బాషా, అరవ సుబ్బారెడ్డి, గజ్జల నరసారెడ్డి, మణి, ప్రభాకర్ యాదవ్, నాగముని, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## డా.ఐ.శివానాయక్‌కు మేరీ మెక్ కలాం అవార్డు ప్రదానం

**కడప కార్పొరేషన్, జులై 9, ప్రభాతవార్త:**



కడప జిల్లా వైఎస్ఆర్‌సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డా.ఐ.శివా నాయక్‌కు మేరీ మెక్ కలాం అవార్డును ఎంఎన్ఆర్ సంజీవిని ఫిజియోథెరపీ కాలేజీ, ఫిజియో ఫౌండేషన్ ఇండియా నిర్వాహకులు డా.అచ్యుత్ ప్రసాద్, డా.జగదీష్, ప్రిన్సిపల్ డా.మాధవిలు ప్రదానం చేశారు. శనివారం హైదరాబాదు ఎంఎన్ఆర్ సంజీవిని ఫిజియోథెరపీ కాలేజీ, ఫిజియో ఫౌండేషన్ ఇండియాలో ది రైస్ ఆఫ్ ఫిజియో కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్నేషనల్ ఫిజియో కాన్ఫరెన్స్‌లో కడప జిల్లా వైఎస్ఆర్‌సీపీ జిల్లా విభాగం అధ్యక్షులు డా.ఐ.శివా నాయక్‌కు మేరీ మెక్ కలాం అవార్డును నిర్వాహకులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా.శివ నాయక్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉచిత వైద్య సేవలు, సామాజిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, పార్టీలో సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందించా రని తెలిపారు. అవార్డు వచ్చినందుకు పార్టీ ముఖ్య నాయకులు, ఏపీ ఫిజియో థెరపీ అసోసియేషన్, అలైడ్ హెల్త్ ఛైర్మన్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు డా.శివానాయక్‌ను అభినందించారు.

## మిడ్‌టౌన్ రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

### అధ్యక్షులు బచ్చు కిరణ్‌కుమార్




**ప్రొద్దుటూరు జులై 9, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం స్థానిక రోటరీ కంటి ఆసుపత్రి సభా భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గా కిరణ్ కుమార్, సెక్రటరీగా అల్లీ తుకారాం, సభ్యుల చేత ప్రమాణ స్వీకార ప్రత్యేక అధికారి సాధు గోపాల కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా 2024 25 కు కాబోయే డిస్టిక్ గవర్నర్ సాదు గోపాలకృష్ణ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రపంచ వ్యాప్త సేవలు గురించి వివరించారు. సమాజ సేవ చేసే వారిని గుర్తించి రోటరీ క్లబ్ సభ్యులుగా చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంపాదించే సొమ్ములో కొంత భాగం సేవ చేసేందుకు ఉపయోగించే విధంగా వారికి వివరించాలన్నారు. నూతన ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, సెక్రటరీ తుకారాం మాట్లాడుతూ గత కమిటీ సభ్యుల లాగే తాము కూడా సమిష్టిగా పనిచేసి మిడ్ టౌన్ రోటరీ క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తమపై నమ్మకంతో ఈ పదవి అందించడం ఆనందకరమన్నారు. తమ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తామని వివరించారు. రోటరీ ఐ హాస్పిటల్ కోటా శివకుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సభ్యులకు సూచించారు. పేద రోగుల కోసం రోటరీ ఐ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలు, రాయలసీమలో ఎక్కడా లేని విధంగా పరికరాలు, సిబ్బంది ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని వివరించారు. నెలకు 300 నుండి 400 మందికి ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను అడ్డుకున్న ప్రజా ప్రతినిధులు

### ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు ...కాంట్రాక్టర్‌పై ఒత్తిడి

**బద్వేలు, జూలై 09 ప్రభాతవార్త :**



గత కొన్నేళ్లుగా సీసీ రోడ్డుకు నోచుకోని శివాలయం రోడ్డు నేడు సీసీ రోడ్డు వేయాలని ప్రజా ప్రతినిధులు నిర్ణయించారు. అయితే రోడ్డు వేసే సమయంలో కింద ఉన్న రోడ్డు మట్టానికి 2 అడుగులు క్రింది భాగం తీసి వేయాలని కాంట్రా క్టర్ పై ఒత్తిడి తేవడంతో అక్కడి ప్రజలు ఆ ప్రజా ప్రతినిధి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వప్రయోజనాల కోసం కాకుండా ప్రజలకు అవసరమయ్యే విధంగా రోడ్డు వేయాలి తప్ప ప్రజా ప్రతినిధులు చెప్పారని ఇష్టానుసారంగా రోడ్డు వేస్తే సహించేది లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 3 రోజుల క్రితం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.3 కోట్లతో సీసీ రోడ్డు పనులను ప్రారంభిం చారు. పనులు ప్రారంభించిన 5 గంటల లోనే అక్కడ గొడవ జరిగింది. రోడ్డు వేసే సమయంలో ఏ విధమైన నిబంధనలు తీసుకొని వేస్తారో అదే విధంగా వేయాలి తప్ప రోడ్డును తగ్గించి వేయడం వలన భవిష్యత్తులో కుంగిపోవడమే కాకుండా వర్షా కాలంలో నీరు నిలబడి వేసిన రోడ్లన్నీ దెబ్బతినే పరిస్థితి ఏర్పడు తుందని మండి పడుతున్నారు. నాయకులు చెప్పిన విధంగానే రోడ్లు వేయాలని ఒత్తిడి తేవడంతో అధికారులు కూడా వెనక్కి తగ్గుతున్నారు. ఇంత జరుగుతున్నా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మౌనంగా ఉన్నారు తప్ప రోడ్లు మనం చెప్పిన ప్రకారం రావు, ఒక పద్ధతి ప్రకారం ఇంజనీర్లు సూచించిన విధంగా వస్తాయని ఆ ప్రజా ప్రతినిధులు చెప్పకపోవడంతో గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. రోడ్డును ప్రారంభించిన సాయంత్రమే ప్రజలకు, ప్రజా ప్రతినిధికి వాగ్వివాదం జరగడమే కాకుండా రోడ్డు తగ్గింపుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు వేసినప్పటికీ ఎక్కడా సమస్యలు లేవని, కొన్ని ప్రాంతాలలోనే సమస్యలు ఉండడం వలన కాంట్రాక్టర్లు కూడా వెనక్కి వెళుతున్నారని సమా చారం. మున్సిపాలిటీలో కొన్ని వార్డుల్లో రోడ్లు వేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే నెల్లూరు రోడ్‌లోని అయ్యప్ప స్వామి గుడి ప్రాంతం నుండి రూపరాంపేటకు వెళ్ళే రహదారి పరిస్థితి కూడా దయనీయంగా మారింది. ఈ దారి గుండా నిత్యం వేలాది మంది ప్రజలు, వందలాది వాహ నాలు తిరుగుతున్నప్పటికీ రోడ్డు వేయడంలో నిర్లక్ష్యం వహించడానికి ఒక నాయ కుడే కారణం అంటున్నారు. అక్కడ కూడా ఒక రైస్ మిల్లు యజమాని రోడ్డు వేయకుండా అడ్డుకున్నారని, అందుకే ఇన్ని రోజులు వేయలేక పోయామని ఒక కాంట్రాక్టర్ చెప్పకనే చెప్పారు. ప్రజలు ఆ యజమానిపై మండిపడడమే కాకుండా ప్రజా ప్రతినిధుల తీరుపై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా ఏమీ చేయలేక మౌనం వహిస్తున్నారు తప్ప సరైన నిర్ణయం తీసుకొని ముందుకు పోలేక పోతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కమలాపురం, జులై 9, ప్రభాతవార్త:**



కడప-తాడిపత్రి రహదారిలోని పందిళ్లపల్లె వద్ద ఆదివారం లారీ, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయా లయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా జీవన్‌కుమార్



**బద్వేల్ జులై 9, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ) కడప జిల్లా కార్యదర్శిగా బద్వేల్ నియోజకవర్గానికి చెందిన జ్యేష్టది జీవన్ కుమార్ ను నియమిస్తూ ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్ నియామకపత్రాన్ని పంపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెరెడ్డి తులసిరెడ్డి చేతుల మీదుగా వేంపల్లిలోని ఆయన స్వగృహంలో జీవన్ కుమార్ కు అందజేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం జీవన్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మీడియా సెల్ రాష్ట్ర చైర్మన్ తులసిరెడ్డి గారికి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు చక్రవర్తి ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

## మారమ్మతల్లికి కిరీటం వితరణ

**చిట్వేలి, జులై 9 ప్రభాతవార్త**



చిట్వేలి బ్రాహ్మణవీధిలో వెలసిన శ్రీ మారమ్మతల్లికి రాళ్లను పొదిగిన కిరీటాన్ని ఆదివారం అమ్మవారికి వితరణగా అందించారు. ఈ మేరకు బ్రాహ్మణవీధిలోని చప్పిడి సాంబయ్య, చప్పిడి లక్ష్మీ దంప తులు 7500 విలువ చేసే ఈ కిరీటాన్ని అమ్మవారికి వితరణగా అందించారు. ఆలయ అర్చకులు నాని అమ్మవారికి ఉదయం అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి కిరీటాన్ని అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలు అందించారు. ఆలయ అభివృద్ధికి కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు తాలుకా ఎన్‌జిఒ అధ్యక్షులుగా పి.ఓబులేశు

**రైల్వేకోడూరు రూరల్, జులై 9 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు తాలుకా ఎన్‌జిఒ అధ్యక్షులుగా పోలిచెర్ల ఓబులేశును ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఒ హోంలో నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న పి.ఓబులేశు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి రవికుమార్, ట్రెజరర్, ఎన్నికల పరిశీలకులు నిత్యపూజయ్య ఆధ్వర్యంలో ఎన్‌జిఒ ఎన్నిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసిన పోలిచెర్ల ఓబులేశు ఉద్యోగుల అభిమానాన్ని చూరగొన్నారని, ఉద్యోగులకు అన్యాయం జరిగితే క్షణంలోనే వారి ముందు ఉండి పోరాటం చేయడంలో పోలిచెర్ల ఓబులేశు నిజాయితి కలిగిన ఎన్‌జిఒ అధ్యక్షులు అని అన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎప్పటికీ ఎన్‌జిఒ అధ్యక్షులు పి.ఓబులేశే ఉంటారని శ్రీనివాసులు, రవికుమార్, నిత్యపూజయ్యలు తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగుల సంఘానికి ఓబులేశు చేస్తున్న సేవలు మరువరానివని, అదే విధంగా ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఎన్‌జిఒ అధ్యక్షులుగా ఎన్నికయ్యారని, ఇటీవల కాలంలో కంటి వైద్యనిపుణులుగా పనిచేస్తున్న పి.ఓబులేశును ఒంటిమిట్ట, సిద్దవటం తదితర ప్రాంతాలకు బదిలీ చేసిన విధితమే. ఈనేపథ్యంలో మరలా ఎన్‌జిఒ సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతూ కంటివైద్య నిపుణులుగా పోలిచెర్ల ఓబులేశు రైల్వేకోడూరు ప్రాంతానికి రావడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం ఎన్నిక కాబడిన పోలిచెర్ల ఓబులేశును గజ మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి అస్లాం, అసోసియేషన్ ప్రెసిడెంట్ రవికుమార్, ఉపాధ్యక్షులు గౌరీశంకర్, ఉషారాణి, సతీష్‌రెడ్డి, అనసూయ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. రైల్వేకోడూరు చరిత్రలో ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులుగా ఎన్నికైన పి.ఓబులేశు సేవలను ఉద్యోగులు గుర్తించి ఆయనను ఎన్నుకోవడం సంతోషకరమైన విషయమని ఉద్యోగ సంఘాలు పేర్కొన్నారు.

# గండికోటకు మరో స్టార్ గ్రూప్‌ను కూడా తీసుకొస్తాం

## - ఒబేరాయ్ గ్రూప్ హోటల్స్ పెట్టుబడులు పట్టడం శుభ పరిణామం
## కొప్పర్తి డిక్సన్ కంపెనీ ద్వారా మరో వెయ్యి మందికి ఉద్యోగాలు
## - కొప్పర్తిలో పలు కంపెనీలతో ఎంవోయూలు చేసుకుంటాం
## - సీఎం జగన్‌మోహన్‌రెడ్డి




**జమ్మలమడుగు, జులై 9, ప్రభాతవార్త:**
ఏపీలో మూడు చోట్ల సెవెన్ స్టార్ హోటళ్ల నిర్మాణానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం గండికోటలో భూమి పూజ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం గండికోటలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి పర్యటించారు. ఒబేరాయ్ హోటల్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. మూడు చోట్ల సెవెన్ స్టార్ హోటళ్ల నిర్మాణాలకు గండికోటలో సీఎం భూమి పూజ చేశారు. గండికోట, తిరుపతి, విశాఖలో వీటిని నిర్మించనున్నారు. ఒబెరాయ్ సంస్థ ప్రతినిధులతో సీఎం జగన్ సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఒబెరాయ్ హోటల్స్ ఎండీ విక్రంసింగ్ ఒబెరాయ్, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రులు ఆర్‌కే రోజా, ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

**గండికోటను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం : సీఎం**
గండికోటను ప్రపంచానికి పరిచయం చేయబోతున్నామని ఒబెరాయ్ వంటి పెద్ద కంపెనీలు గండికోటలో స్టార్ హోటల్ ఏర్పాటు హర్షనీయమని సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వైఎస్ఆర్ జిల్లా గండికోటలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విశాఖ, తిరుపతి ఒబెరాయ్ హోటల్స్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేసి ఆయన సభలో మాట్లాడుతూ ఒబెరాయ్ గ్రూప్ హోటల్స్ పెట్టుబడులు పెట్టడం శుభ పరిణామమన్నారు. స్టార్ గ్రూప్‌ల రాకతో గండికోటను టూరిజం మ్యాప్‌లోకి తీసుకెళ్తామన్నారు. గండికోట అంతర్జాతీయ మ్యాప్‌లోకి వెళ్తుంది. ఒబెరాయ్ సెవెన్ స్టార్ హోటల్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కొప్పర్తి డిక్సన్ కంపెనీ ద్వారా మరో వెయ్యి మందికి ఉద్యోగాలు, కొప్పర్తిలో పలు కంపెనీలతో సోమవారం ఎంవోయూలు చేసుకుంటామన్నారు. గండికోటలో గల్ఫ్ కోర్సును ఏర్పాటు చేయాలని ఒబెరాయ్‌ని కోరామన్నారు. త్వరలో కడప స్టీల్ ఫ్యాక్టరీకి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాబోతోందని సీఎం జగన్ పేర్కొన్నారు.

**రాష్ట్రంలో అభివృద్ధిని సీఎం జగన్ పరుగులు పెట్టిస్తున్నారు : మంత్రి రోజా**
రాష్ట్రంలో అభివృద్ధిని సీఎం జగన్ పరుగులు పెట్టిస్తున్నారని ఏపీ పర్యాటక శాఖ మంత్రి రోజా అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా పాలన చేస్తున్నారని ఏపీలో పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రికార్డు సృష్టించాలన్నా బద్దలు కొట్టాలన్నా సీఎం జగన్‌కే సాధ్యమని స్పష్టం చేశారు.

**గండికోట చారిత్రాత్మక ప్రదేశం : ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి**
గండికోట చారిత్రాత్మక ప్రదేశమని ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి అన్నారు. పర్యాటక రంగంలో కొత్త అధ్యాయానికి సీఎం శ్రీకారం చుట్టారని, పోలవరం ప్రాంతాల్లో కూడా పర్యాటక అభివృద్ధి జరుగుతోందన్నారు. గండికోట దేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు.

# శ్రీయల్లమ్మ తల్లి పూలతేరుపై ఊరేగింపు



**పీలేరు, జూలై 09 ప్రభాతవార్త॥**
కలికిరి గ్రామ దేవత శ్రీయల్ల మ్మ దేవత తిరుణాలను అత్యంత వైభవంగా జరుగుతున్న శుభసం దర్భంగా శ్రీయల్లమ్మ దేవతకు పూల తేరుపై పురవీధులలో ఊరేగింపు చేశారు. ఈసందర్భంగా గ్రామ ప్రజ లు మొక్కుబడులుతో బోణాలు సమర్పించి పొట్టేళ్ల బలిదానం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీయల్లమ్మ దేవాలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి కలికిరి గ్రామ సర్పంచి రెడ్డి వారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ెడ్డివారి వెంకటరెడ్డి, రెడ్డివారి సురేంద్రరెడ్డి , రెడ్డివారి మధుసూదన్‌రెడ్డి , రెడ్డివారి యోగేష్‌రెడ్డి, రెడ్డివారి వరున్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపునిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆధునిక అల్లోపతి వైద్యానికి శాస్త్రీయ యోగ



**పీలేరు, జూలై 09 ప్రభాతవార్త॥**
యోగా థెరఫిలో భాగంగా యోగా ద్వారా దీర్ఘకాలిక జబ్బులను తగ్గించ డానికి పీలేరులో ఉన్నటు వంటి ప్రముఖ ఆసుపత్రిలో డాక్టర్సు ని సంప్రదించి కొన్ని ఆసుపత్రి లో యోగా థెరఫి సెంటర్లను ప్రారంభిం చినట్లు యోగా థెరఫిస్టు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ షీ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయలసుధాకర్ రాయులు తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో అనేక మందిని పట్టిపీడిస్తున్న అధిక బరువు రక్తపోటు మధుమేహం, హార్మోనల్ ఇన్ బ్యాలెన్సు రుతు గర్భ సంబంధ సమస్యలు థైరాయిడ్ లాంటి జబ్బులకు యోగాలో చక్కటి ఆసనాలు ప్రాణాయామాలు ముద్రలు కలవని యోగా విద్య శాస్త్రీయంగా నిరూపితమైనదన్నారు. గుప్తా ఆసుపత్రిలో ప్రతి సోమవారం, మంగళవారం ఉదయం నుంచి 12 గంటల వరకు యోగా తెరఫి అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈసందర్భంగా గోడపత్రికలను గుప్తా ఆసుపత్రి డాక్టర్ మమతాలక్ష్మీ శ్రీనివాస్ దంపతులు ఆసుప త్రి నందు ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యోగాకు సంబంధించిన తెరఫిస్టు మా ఆసుపత్రి లో అందుబాటులోకి రావడం ఎంతో హర్షనీయం అని మెడికేషన్ విత్ మెడిటేషన్ ఎంతో వసరం అని డాక్టర్లు తెలియజేశారు. పీలేరులోని ఆసుపత్రిలో అవసరమైన చోట వారికి యోగ తెరపిని అందించడం జరుగు తుందని షీ దివ్య యోగ విద్యాలయం నిర్వాహకులు తెలిపారు.

# పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి



ఎమ్మెల్యేతో కలిసి ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న మలిశెట్టి

**చిట్వేలి, జులై 9 ప్రభాతవార్త**
డాక్టర్ వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పులివెందులకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్‌మోహన్‌రెడ్డిని వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజులు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుతో కలిసి శనివారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు మలిశెట్టి ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాల గురించి ముఖ్యమంత్రితో చర్చించినట్లు రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధికి సహాయపడాలని కోరినట్లు మలిశెట్టి తెలిపారు. ప్రతిఇంటా ప్రజలకు చేకూరుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తిని వ్యక్తపరుస్తున్నట్లు, రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రానున్న ఎన్నికల్లో గెలుపు తథ్యమని తెలపడంతో ముఖ్యమంత్రి స్పందించి చిరునవ్వు నవ్వుతూ దగ్గరకు పిలిచి భుజం తట్టి గుడ్‌లక్ రమణ అన్నారని మలిశెట్టి తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ 175 స్థానాల్లో గెలుపొందే దిశగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సూచించినట్లు మలిశెట్టి వెంకటరమణ తెలియపరిచారు. ముఖ్యమంత్రి పలుకరించిన తీరు తనలో నూతన ఉత్తేజాన్ని, సంతృప్తిని కలిగించాయని మలిశెట్టి అన్నారు. తదుపరి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులతో కలిసి పలు అంశాలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించినట్లు మలిశెట్టి వివరించారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**10, ఇంటర్‌లో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు**



విద్యార్థికి నగదు, మెమెంటో అందజేస్తున్న సంజీవని హాస్పిటల్ డా॥ కోటా సుమన్, డా॥ వై.వి.సరస్వతి.

**బద్వేలు అర్బన్, జూలై 09 ప్రభాతవార్త :**
విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డా॥ కోటా సుమన్, షుగర్ వ్యాధి నిపుణురాలు డా॥ వై.వి.సరస్వతి, గైనకాలజిస్ట్ డా॥ సముద్రాల పవిత్ర అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక సంజీవని హాస్పిటల్‌లో 2022-23 విద్యా సంవత్సరానికిగాను 10వ తరగతిలో 12 మంది, ఇంటర్‌లో 7 మంది, బిడిఎస్‌లో ఒకరు, ఎంబిబిఎస్‌లో ఒకరు అత్యుత్తమ ఫలితాలు సాధించగా విద్యార్థినీ విద్యార్థులకు 1000 రూపాయలు నగదు ప్రోత్సాహంతో పాటు, సంజీవని మెరిట్ అవార్డులను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డా॥ కోటా సుమన్, డా॥ వై.వి.సరస్వతి, డా॥ సముద్రాల పవిత్ర మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే దిశగా ముందుకు పోవాలన్నారు. చదువుతో పాటు సంస్కారం, సేవా భావం కూడా ఎంతో అవసరం అన్నారు. మెరిట్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం సంజీవని హాస్పిటల్ వారి ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని గురువులకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూరే వెంకట సుబ్బయ్య, రేష్మ, సుధాకర్, సంజీవని హాస్పిటల్ సిబ్బంది సుబ్బరాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మరింత అభివృద్ధిగా అడుగులు వేస్తాం

## ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి




**పులివెందుల, జూలై 9 ప్రభాతవార్త :**
అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణాన్ని దేశానికే ఆదర్శనీయం.. అని సగర్వంగా తెలుపుకుంటున్నానని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. రెండవ రోజు ఆదివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ. 142.37 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ. 3.25 కోట్ల పాడా నిధులు వెచ్చించి.. అధునాతన వసతులతో నూతనంగా నిర్మించిన పులివెందుల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ భవనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్ట్ లోభాగంగా రూ. 16.18 కోట్ల వ్యయంతో అత్యంత ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ నూతనంగా అభివృద్ధి చేసిన పులివెందుల సిటీ ఫారెస్ట్ (రాణి తోపు) కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. 30 ఎకరాల్లో ఉన్న ఈ వనంలో ఆకట్టుకునే ఎంట్రీ ప్లాజా, మార్కెట్ బ్లాక్, పాత్ వే, పార్కింగ్ ఏరియా స్టోన్ గజెబో, అందమైన శిల్పాలు, ఆహ్లాదకరమైన గ్రీనరీ ఇక్కడి ప్రత్యేకతలు. సిటీ ఫారెస్ట్ ప్రాంగణంలోనే.. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్ట్ లో భాగంగా... రూ. 39.00 కోట్లతో అభివృద్ధి చేసిన గరండాల రివర్ ఫ్రెంట్ (ఫేస్-1) గార్డెన్ కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. 3.00 ఎకరాల విస్తీర్ణంలో 1.25 కి.మీ. పొడవుతో నిర్మితమైన ఈ పార్కులో.. రెండు చెక్ డ్యాములు, బోటింగ్, ఫ్లోటింగ్ జెట్టీ, వ్యూ పాయింట్, సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్ మొదలైన సదుపాయాలున్నాయి. పార్కులో ఎంట్రీ ప్లాజా, యోగా, వాటర్ ఫౌంటెన్, బీచ్ వాలీబాల్, మియావకీ ఫారెస్ట్, హార్డ్ అండ్ సాఫ్ట్ స్కేప్స్, ఓపెన్ జిమ్ తదితర సదుపాయాలు ఉన్నాయి. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. రూ. 32.82 కోట్లతో అధునాతన వసతులతో 8 ఎకరాల్లో నిర్మించిన "వైఎస్ఆర్ ఐ.ఎస్.టి.ఏ." ఇంటిగ్రేటెడ్ స్కిల్ ట్రైనింగ్ అకాడమీకి సబంధించి.. 240 మంది కెపాసిటీ తో అకాడమిక్ బ్లాక్, 100 మంది కెపాసిటీతో హాస్టల్ బ్లాక్, 200 మంది కెపాసిటీతో మల్టీపర్పస్ హాల్ భవనాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో.. ఇందులో డ్రోన్స్, ఆటోమోటివ్, రబ్బర్, టూరిజం, హాస్పిటాలిటీ, కట్టడాలు, ఐటి, ఐటి విఏ టెక్నాలజీలకు సంబంధించి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పబ్లిక్ ప్రయివేట్ పార్ట్నర్ ఆధ్వర్యంలో.. ఏపీ కార్ల్ ప్రాంగణంలో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన.. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లైవ్ స్టాక్ ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందించే సప్లిమెంట్స్ తయారీలో పేరెన్నికగన్న "నుటెక్ బయో సైన్సెస్" ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. మొదటి దశలో సంవత్సరానికి రూ.50 కోట్ల టర్నోవర్ లక్ష్యంతో.. 50 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనుంది. రూ.26.12 కోట్ల రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) నిధులతో.. 12.86 ఎకరాల్లో.. 12 రకాల క్రీడాంశాలకు సంబంధించిన "వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ" ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా... హాకీ, ఆర్చరీ బ్లాకుల్లో క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలకు శుభారంభం పలికారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలన్నీ కూడా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎస్పి కెకేఎన్ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డీవోల పర్యవేక్షణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చక్కగా సాగాయి. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, లతో పాటు.. ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి దనుంజయ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్, రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి విజయకుమార్, నూ టెక్ ఎండి ప్రతాప్ రెడ్డి, ఏపీ కార్ల్ సీఈవో రమణా రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# డీఈఓ రాఘవరెడ్డిపై అసత్య ఆరోపణలు తగవు

## - ఉపాధ్యాయ సంఘం నాయకులు



**కడప వైద్యవిధానం, జులై 9, ప్రభాతవార్త:**
బీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్‌లో విద్యార్థి మృతిపై స్కూలు మూసివేయడం విధితమే. స్కూలు ఓపెన్ విషయంపై డీఈవో లంచం అడిగినట్లు దుష్ప్రచారం చేయడం యాజమాన్యం సుబ్బారెడ్డికి తగదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నా రు. ఆదివారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీరం సుబ్బారెడ్డికి డీఈవో రాఘవరెడ్డికి ఎటువంటి సంబం ధం లేకపోయినా డీఈవోపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సీజ్ చేసిన స్కూలును మరలా తెరిపించు కునేందుకు కరస్పాండెంట్ బీరం సుబ్బా రెడ్డి డీవోను నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ అడిగా రని అందుకు డీఈవో కమిషనరేట్ నుంచి ఆదేశాలు వస్తే తెలియజేస్తానని చెప్పారన్నారు. ఈ మేరకు యాజమాన్యం డీఈవోపై అసత్య ఆరోపణలు మాను కొని చట్టపరంగా నడుచుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో పీఆర్ టీయూ ఏపీ రాష్ట్ర కార్యదర్శి చింతల్‌రాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, కోశాధికారి శశిశర్, అపాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మో హన్ టీచర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నాయకులు విశ్వ నాథరెడ్డి, టీచర్స్ వైఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేబాబు, ఏపీపీఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ అబ్దుల్లా, టీఆర్‌టీయూ నాయకులు సమ్మెటశశిధర్, రవీంద్ర, జిల్లా కోశాధికారి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఆరోగ్య భారత్ ఫౌండేషన్



నిరుపేదకు సాయం చేస్తున్న ఆరోగ్య భారత్ ఫౌండేషన్ సభ్యులు.

**బ్రహ్మంగారి మఠం, జూలై 09 ప్రభాతవార్త :**
మనకు ఉన్న దానిలో కొంత మేరకు పేదలకు సాయం చేయడమే మనిషి యొక్క కనీస ధర్మం. అలాంటి కోవకు చెందినదే బద్వేలు ఆరోగ్య భారత్ ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. ఆదివారం మండలంలోని దిరసవంచ పంచాయతీలో ఉన్న రాజుపేట గ్రామంలో ఉండే ఒక నిరుపేద పీరుసాహెబ్ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆరోగ్య భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడుతూ రాజుపేట గ్రామంలో పీరుసాహెబ్ అనే వ్యక్తికి పెరాలసిస్ వచ్చి ఆరోగ్యం సరిగా లేక కేవలం మంచానికే పరిమితమై పూట గడవడానికి ఇబ్బంది పడుతున్న కుటుంబాన్ని మా సంస్థ సభ్యులు గుర్తించడం జరిగిందని, ఆ కుటుంబానికి మా సంస్థ తరుపున కొంత సహాయం చేయడం జరిగిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ దిక్కులేని స్థితిలో ఉన్నటువంటి వారికి ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి సేవా భావం కలిగి కొంత మంది పేదలకైనా, వృద్ధులకైనా, అనాధలకైనా మీకు తోచినంత సహాయ సహకారాలు అందించాలన్నారు. మానవ సేవే మాధవ సేవగా భగవంతుడు గుర్తిస్తాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రామసుబ్బారెడ్డి, విశ్వనాథ రెడ్డి, శేఖర్, సుబ్బరాజు, పీరయ్య, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# వేంపల్లె-రాయచోటి రోడ్డును బాగు చేయించండి

**వేంపల్లె, జూలై 9, ప్రభాతవార్త ॥**



మాట్లాడుతున్న తులసిరెడ్డి

రోడ్లు ప్రగతికి, నాగరికతకు ప్రతిరూపాలు అని, సీఎం జగన్ పాలనలో గతంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోనే రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయంటే రాష్ట్రంలో మిగతా రోడ్లు ఎలా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. వేంపల్లె- చక్రాయపేట- లక్కిరెడ్డి పల్లె-రాయచోటి రోడ్డు విస్తరణ పనులు మూడేళ్ల కిందట ప్రారంభం అయ్యాయని, విస్తరించే పేరుతో రోడ్డును తవ్వారు.. పనులు పూపర్తి చేయలేదన్నారు. కొండ నాలుకకు మందువేస్తే, అసలు నాలుక ఊడిపోయినట్లు ఉందన్నారు. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు దెబ్బతిని షెడ్లకు పోతున్నాయన్నారు. గంట ప్రయాణానికి 2గంటలు పడుతోందన్నారు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ద్విచక్రవాహనదారుల కష్టాలు చెప్పనలవి కాదని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎలాగో ఇడుపులపాయకు వచ్చారు. పది నిమిషాల పాటు ఈ రోడ్డు మీద ప్రయాణిస్తే ఆయనకు తెలుస్తుంది రోడ్ల దుస్థితి గురించి అన్నారు. ఆ రోడ్డుపై ప్రయాణించాలని తులసిరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# విధులేమో భారం.. ఖర్చులేమో కష్టం

## కార్యక్రమం ఏదైనా ఖర్చులు అధికారులవే..!!



**రాయచోటి, జులై 9 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో నూతన జిల్లాలు విభజన అని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత చాలామంది ప్రభుత్వ అధికారులు ఎంతో సంతోషపడ్డారు. చిన్న జిల్లాలు వస్తే ఉద్యోగులకు కొంతమేర పని భారం తగ్గడంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని అనుకున్నారు. అయితే నూతన జిల్లాల విభజన అనంతరం అధికారులు అనుకున్న దానికి భిన్నంగా జరగడంతో పని భారం పెరగడంతో పాటు ఖర్చులు అధికం కావడంతో మండల స్థాయి అధికారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పని భారం పెరగడంతో అధికారులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు ఆరు నియోజకవర్గాలు 30 మండలాలతో ఏర్పడిన అన్నమయ్య జిల్లా ఏర్పడి 15 నెలల కావస్తుంది నాటి నుండి నేటి వరకు అధికారులకు సిబ్బందికి రోజురోజుకు పని భారం పెరుగుతుంది. రోజుకి 24 గంటలు అధికారులకు పనిచేసేందుకు సమయం చాలక పోవడం చూస్తే అధికారుల పరిస్థితులను ఒకసారి అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక శాఖ అని కాదు అన్ని శాఖలలో పరిస్థితి ఒకే రీతిలో ఉండడంతో అధికార యంత్రాంగం అయోమయానికి గురవుతుంది. పని ఒత్తిడితో పాటు ఖర్చులు కూడా పెరిగిపోవడంతో మండల స్థాయి అధికారులకు ఏం చేయాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. జిల్లా ఏర్పాటు అయితే అయింది కానీ అధికారులకు కేటాయించిన భవనాలు ఏవి కూడా సదుపాయాలతో లేకపోవడం భవనాల మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో అధికారులు వారి సొంత జేబుల్లో నిధులను కేటాయించాల్సి వస్తుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని శాఖలలో ఫర్నిచర్ ను కూడా సిబ్బంది అధికారులు కలిసి చందాలు వేసుకొని కొనుగోలు చేసినట్లు మాట్లాడుకోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. ఓ శాఖ అధికారి అయితే ఖర్చులు అధికం కావడంతో ప్రజల వద్ద చేయి చాపలసి చూస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా కష్టపడి పని చేసి ఒక గంట అయినా విశ్రాంతి తీసుకుందామంటే ఉన్నతాధికారుల వీసీలు కాన్ఫరెన్స్ లతో సమయం అంతా పూర్తవుతుందని ఇంటికి వెళ్లే పిల్లలతో ఆనందంగా గడిపేందుకు కూడా సమయం కుదరడం లేదని అధికార యంత్రాంగం తీవ్ర మనస్తాపం చెందుతున్నారు. ప్రధానంగా ముఖ హాజరును ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేసి ఉదయం 10 లోపు సాయంత్రం 5:30 లోపు హాజరు వేయాలని లేకపోతే జీతం కట్ అవుతుందని నిబంధనలో చెప్పినప్పుడు అధికారులు కూడా ఖచ్చితంగా ఐదున్నర తర్వాత కార్యాలయాల్లో పనిచేయకూడదని నిబంధనలను కూడా ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అధికారులపై ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందని ఈ విధానం సరైనది కాదని వారు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

**కార్యక్రమాలు ఏవైనా భారం అధికారులకే :**
నూతనంగా ఏర్పడిన జిల్లాలో అధికారులు ఖర్చులతో సతమతమవుతున్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం కొంత మాత్రమే నగదు కేటాయిస్తుంది ఏర్పాటు చేసే కార్యక్రమాలకు ఖర్చులు మాత్రం అధికంగా అవుతున్నాయి. జిల్లా ఏర్పడిన అనంతరం పలు శాఖల అధికారులు రాజకీయ నాయకులు పర్యటనలు చేశారు.ఈ పర్యటనల్లో జిల్లాలోని కొన్ని శాఖల అధికారులు సొంత నిధులు ఖర్చు చేసినట్లు ప్రచారం జరిగింది. కొన్ని శాఖల్లో సిబ్బంది వద్ద కూడా వేల రూపాయలు వసూలు చేసినట్లు విమర్శలు కూడా వచ్చాయి. ఏది ఏమైనప్పటికీ మండల స్థాయి అధికారులకు జిల్లాస్థాయి అధికారులకు పని భారం పెరగడంతో పాటు ఖర్చులు కూడా పెరిగాయి అనేది వాస్తవంగా కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది.

